హిడ్మా బూటకపు ఎన్‌కౌంటర్‌పై విచారణ చేయాలి

సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామేశ్వరరావు డిమాండ్

విశాలాంధ్ర-విజయనగరం: మావోయిస్టు అగ్రనేత హిడ్మా మరణం అంతా భూటకపు ఎన్‌కౌంటర్ అని సిపిఐ రాష్ట్రకార్యవర్గసభ్యులు పి.కామేశ్వరరావు ఆరోపించారు. గత కొంతకాలంగా కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టుల మారణకాండను చేపడుతోందని అన్నారు. మావోయిస్టులు చర్చలకు సిద్ధమని చెప్పినా హింసాకాండను ఆపలేదని అన్నారు. ఎందరో మావోయిస్టు నేతలను హతమార్చారని, చివరకు అగ్రనేత హిడ్మాను లక్ష్యంగా చేసుకుని గాలించి బూటకపు ఎన్‌కౌంటర్ చేసారని ఆరోపించారు. దీనిని తాను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈఎన్‌కౌంటర్‌పై తక్షణమే న్యాయవిచారణ జరపాలని డిమాండ్ చేసారు.

రక్షణ గోడకు మరమ్మతులు

విశాలాంధ్ర వార్త కి స్పందన

విశాలాంధ్ర-గరివిడి : గరివిడి బ్రిడ్జిపై రక్షణ గోడ దెబ్బతిన్న విషయాన్ని విశాలాంధ్ర పత్రిక ప్రధానంగా ప్రస్తావించడంతో సంబంధిత అధికార్లు వెంటనే స్పందించారు. సమస్య తీవ్రతను గుర్తించిన రోడ్డు & భవనాల శాఖ అధికారులు పరిశీలన చేసి తక్షణమే మరమ్మతు పనులు ప్రారంభించారు.రక్షణ గోడ పునర్నిర్మాణానికి అవసరమైన సామగ్రిని బ్రిడ్జి ప్రాంతానికి తరలించి, కార్మికులను నియమించి వేగంగా పనులు చేపట్టారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్య పరిష్కారం దిశగా అడుగులు పడటంతో గరివిడి ప్రజల్లో హర్షం వ్యక్తమైంది.ప్రజల సమస్యను వెలుగులోకి తెచ్చి అధికారులను కదిలించినందుకు విశాలాంధ్ర పత్రికకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల భద్రత కోసం మీడియా పోషిస్తున్న పాత్రను వారు ప్రత్యేకంగా ప్రశంసించారు. విశాలాంధ్ర వార్త వచ్చిన వెంటనే స్పందించారు. ఇప్పుడు మా సమస్య పరిష్కారం అవుతోందని స్థానికులు తెలిపారు.సమస్యను గుర్తించి చర్యలు తీసుకున్న అధికారులకు ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు.

సైనిక మృతదేహానికి అంతిమ వీడ్కోలు..

మాజీ ఎంపీ బెల్లాన ఘన నివాళులు

విశాలాంధ్ర-చీపురుపల్లి : మెరకముడుదాం : మండలం గొల్లలవలస గ్రామానికి చెందిన అద్దూరి దుర్గాప్రసాద్ అనే అగ్ని వీర్ సైనికుని మృతదేహానికి గురు వారం చీపురుపల్లిలోని పలువురు యువకులు ప్రజా సంఘాలు ఘనంగా వీడ్కోలు పలికారు. దుర్గాప్రసాద్ మృతదేహం పరిసరాలకు చేరుకున్న వెంటనే భారీ స్థాయిలో యువత మృతదేహం ఉన్నవాహనానికి ఊరేగింపుగా తీసుకు వెళుతూ మెరక ముడి దాం మండలం గొల్లల వలస వరకు నివాళు లర్పిస్తూ చేర్పించారు. అంతకుముందు చీపురుపల్లిలో మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ మృతదేహానికి పూలమాలలను వేసి నివాళు లర్పించారు. అస్సాంలో విధి నిర్వహణలో ఉండగా దుర్గాప్రసాద్ నడుపుతున్న ద్విచక్ర వాహనాన్ని ఆర్మీకి సంబంధించిన వ్యాన్ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందాడు.

మండల టీడీపీ అధ్యక్షునిగా వర్రిరమణ ఎన్నిక

విశాలాంధ్ర-జామి: ఎస్‌కోట నియోజకవర్గం పరిధిలోని జామి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా సీనియర్ నాయకుడు వర్రిరమణను అధిష్టానం ఎంపిక చేసింది. ఐవిఆర్ఎస్ ద్వారా ఓటింగ్ చేసిన పార్టీ అధిష్టానం అధిక శాతం మంది వర్రిరమణ పేరును సూచించడంతో ఆయన ఎన్నిక ఏకగ్రీవం అయింది. ఈమేరకు బుధవారం ఆయన తన అనుచరులతో కలిసి స్థానిక ఎస్‌కోట ఎమ్మెల్యే కోళ్ళలలితకుమారిని, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ళరాం ప్రసాద్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. తమ అభిమాన నాయకుడు మండల పార్టీ అధ్యక్షునిగా ఎంపిక కావడంతో అనుచరులు జామి బస్టాండ్‌లో భాణాసంచా కాల్చి సంభరాలు జరుపుకున్నారు. గురువారం జామిలో మండల పార్టీ అధ్యక్షునిగా వర్రిరమణ బాధ్యతలను స్వీకరిస్తారని అనుచరులు తెలిపారు.

సీతం లో "ఏఐ బబుల్ అండర్స్టాండింగ్ ద గ్యాప్ బిట్వీన్ హైప్ అండ్ రియల్ వరల్డ్ ఏఐ" వెబినార్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్థానిక సీతం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ లోని మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగం ఆధ్వర్యంలో "ఏఐ బబుల్ అండర్స్టాండింగ్ ద గ్యాప్ బిట్వీన్ హైప్ అండ్ రియల్ వరల్డ్ ఏఐ అనే అంశంపై వెబినార్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డా. కల్యాణ్ సర్వేపల్లి, ప్రిన్సిపల్ కన్సల్టెంట్- ఇన్ఫోసిస్ హాజరై, కృత్రిమ మేధస్సు ఏ వన్ రంగంలో ఏర్పడుతున్న మార్పులు, హైప్, వాస్తవ ప్రపంచంలో అమలు విధానాలు, పరిశ్రమలపై దాని ప్రభావం వంటి అంశాలను విద్యార్థులకు వివరించారు. ఏ 1 భవిష్యత్ అవకాశాలు, రిస్కులు, నైతిక అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమాన్ని మేనేజ్ మెంట్ స్టడీస్ విభాగాధిపతి డాక్టర్ ఎస్. వరూధిని సమన్వయం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు కొత్త సాంకేతిక పరిజ్ఞానాలను అర్థం చేసుకుని వాటిని తమ కెరీర్ అభివృద్ధిలో ఉపయోగించుకోవాలని సూచించారు. కళాశాల ప్రిన్సి పాల్ డాక్టర్ డి.వి. రామమూర్తి విద్యార్థులు రంగంలో జరుగుతున్న వేగవంతమైన మార్పులపై అవగాహన పెంచుకోవాలన్నారు. కళాశాల డైరెక్టర్ మజ్జి శశి భూషణరావు ఇలాంటి వెబినార్‌లు విద్యార్థులకు ప్రాయోగిక అవగాహనను అందించి, భవిష్యత్ టెక్నాలజీలపై స్పష్టమైన దృక్పథాన్ని ఇస్తాయని తెలిపారు. ఫ్యాకల్టీ సభ్యులు, విద్యార్థిని మరియు విద్యార్థులు వెబినార్‌లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుకు కేంద్రాలు ఏర్పాటు

ఏఓ అనురాధ

విశాలాంధ్ర-దత్తిరాజేరు: రైతుల నుండి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు కొనుగోలకు కేంద్రాలను సిద్ధం చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి అనురాధ తెలిపారు. మండలంలో 11 ధాన్యం కొనుగోలు కేంద్రాలను సిద్ధం చేశామని, వాటి ద్వారా20వేల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేపడతామని తెలిపారు. గురువారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ హరి కిరణ్ తో పలు సమస్యలపై చర్చించారు. ఎక్కడేక్కడ ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తున్నామని విషయం తెలిపారు. అనంతరం తాసిల్దార్ మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని, సకాలంలో డబ్బులు కూడా అందేలా ఏర్పాటు చేయాలని తెలిపారు. అందుబాటులో75 వేల గోనే సంచులు ఉన్నాయని కావలసిన రైతులు తీసుకోవచ్చని లేదనుకున్న గోనే సంచలకు డబ్బులు ఇస్తామన్నారు. కార్యక్రమంలో సి ఎస్ డిటి సత్యనారాయణ, ఏఎస్ఓ జగన్ పాల్గొన్నారు

ఇతర వర్గాలతో సమానంగా ఎస్సీలు ఎదగాలి

వారికి సంక్షేమ పథకాలు సక్రమంగా అందాలి

రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కెఎస్ జవహర్

జిల్లాలో విస్తృత పర్యటన

విశాలాంధ్ర-విజయనగరం: ఎస్సీలపట్ల సానుభూతి కాకుండా, వారి బాధలను మనస్ఫూర్తిగా అర్థం చేసుకొని సహానుభూతి చూపించాలని రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కెఎస్ జవహర్ కోరారు. ఇతర వర్గాలతో సమానంగా ఈ 15 శాతం జనాభా కూడా అభివృద్ధి చెందేందుకు ప్రతీఒక్కరూ సహకారం అందించాలని సూచించారు. కమిషన్ సెక్రటరీ ఎస్.చినరాముడుతో కలిసి ఛైర్‌పర్సన్ జవహర్ గురువారం జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. కమిషన్‌కు కలెక్టరేట్ వద్ద అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. కలెక్టర్ ఎస్.రాం సుందర్ రెడ్డి, ఎస్పి ఏఆర్ దామోదర్‌తో కలెక్టర్ ఛాంబర్లో సమావేశమై వివిధ అంశాలపై చర్చించారు. అంతకు ముందు స్థానిక జిల్లా పరిషత్ అతిధిగృహంలో ప్రజలనుంచి వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 45 వినతులు అందాయి. మధ్యాహ్నం వివిధ శాఖల అధికారులతో కలెక్టరేట్లో సమీక్షా సమావేశాన్ని నిర్వహించి, ఎస్సీల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాల అమలుతీరును తెలుకున్నారు. అనంతరం వివిధ ప్రాంతాల్లో పర్యటించి, క్షేత్రస్థాయి పరిస్థితులను ఛైర్‌పర్సన్ పరిశీలించారు. సమీక్షా సమావేశంలో ఛైర్‌పర్సన్ జవహర్ మాట్లాడుతూ, సంగీత సాహిత్యాలకు నిలయమైన విజయనగరం జిల్లాపై తనకు ప్రత్యేక అభిమానం ఉందని అన్నారు. జనాభాలో సుమారు 15 శాతంగా ఉన్న ఎస్సీలకు భరోసా కల్పించాలని, వారికి సామాజిక న్యాయంతోపాటు అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు అందేలా చూడాలని సూచించారు. అట్రాసిటీ కేసులపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడమే కాకుండా, గాయపడిన వారి మనసులకు స్వాంతన చేకూర్చాలని కోరారు. ఆర్‌డిఓ, డిఎస్‌పి స్థాయి అధికారులు ఎస్సి బాలుర హాస్టళ్లను తరచూ తనిఖీ చేయాలని ఆదేశించారు. కమిషన్ కార్యదర్శి చినరాముడు మాట్లాడుతూ, దళితులనుంచి వచ్చే ఫిర్యాదుల్లో ఎక్కువ శాతం భూములకు సంబంధించినవే వస్తున్నాయని చెప్పారు. వారి సమస్యలకు వీలైనంత త్వరగా పరిష్కారం చూపాలని, చూపలేని పక్షంలో కారణాలను సవివరంగా తెలియజేసి, పరిష్కార మార్గం చూపించాలని సూచించారు. కులం పేరుతో దూషిస్తున్నారన్న కేసులు ఈ ప్రాంతంలో ఎక్కువగా వస్తున్నాయని, వీటిని అరికట్టాలని కోరారు. ఎస్సీల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని, అందువల్లే కమిషన్ కు తొలిసారిగా ఒక ఐఏఎస్ అధికారిని కార్యదర్శిగా నియమించిందని తెలిపారు. జిల్లాలో విజిలెన్స్ అండ్ మోనటరింగ్ కమిటీ సమావేశాలు, సివిల్ రైట్స్ డే నిర్వహణ చక్కగా జరుగుతోందని అభినందించారు. కమిషన్ ఆదేశాలపై జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి స్పందిస్తూ, 15 రోజుల్లో తగిన చర్యలను తీసుకుంటామని తెలిపారు. పిజిఆర్ఎస్ లో పింఛన్ దారుల సంతృప్తే ముఖ్యంగా వివిధ చర్యలను తీసుకుంటున్నామని చెప్పారు. దీనిలో భాగంగా అసంతృప్తి వ్యక్తం చేసిన ఫిర్యాదుదారులను మండల ప్రత్యేకాధికారులు నేరుగా సంప్రదించి, వారి సమస్య పరిష్కారానికి కృషి చేయడం జరుగుతోందని వివరించారు. అవుట్‌సోర్సింగ్ ఉద్యోగాల్లో ఎస్సీల వివరాలను అందజేస్తామని చెప్పారు. పారిశుధ్యం, త్రాగునీటిపై ప్రత్యేక దృష్టి పెట్టామని, అన్ని పాఠశాలల్లో ఆర్ఓ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకున్నామని వివరించారు. అదేవిధంగా ప్రతీనెలా హాస్టళ్లు, పాఠశాలలను సందర్శించి మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేస్తున్నామని తెలిపారు. జిల్లా ఎస్‌పి ఏఆర్ దామోదర్ మాట్లాడుతూ, జిల్లాలో అట్రాసిటీ కేసుల విషయంలో ప్రత్యేక దృష్టి పెడుతూ బాధితులకు న్యాయం అందేవిధంగా కృషి చేస్తున్నామని చెప్పారు. ఎస్సి కాలనీలు, దళిత వాడల్లో తరచూ పర్యటిస్తూ వారికి భరోసా కల్పించేందుకు తమ శాఖ పరంగా ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్.సేధు మాధవన్, ఏఎస్‌పి సౌమ్యలత, డిఆర్ఓ ఎస్.శ్రీనివాసమూర్తి, సాంఘిక సంక్షేమశాఖ డిడి అన్నపూర్ణ, ఎస్సీ కార్పొరేషన్ ఇడి వెంకటేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించండి.. కుటుంబాలను కాపాడుకోండి

ఆటో డ్రైవర్లకు డిఎస్పి రాఘవులు సూచన

విశాలాంధ్ర-చీపురుపల్లి : జీవనోపాధి కొరకు నిత్యం రోడ్లమీద ఆటోలను నడుపుతూ జీవిస్తున్న ప్రతి ఒక్క ఆటో డ్రైవరు విధిగా నిబంధనలను పాటించి ప్రమాదాలకు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చీపురుపల్లి డిఎస్పి ఎస్ రాఘవులు కోరారు. గురువారం నాడు చీపురుపల్లి పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో రోడ్డు భద్రత పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి మాట్లాడుతూ నిర్లక్ష్యంగా వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు గురి కావడం వలన ప్రాణాలు కోల్పోతే ఆయా కుటుంబాలు రోడ్డున పడతాయని ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రత్యేకించి సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం, మద్యపానం సేవించి వాహనాలు నడపడం, మైనర్లకు వాహనాలు ఇవ్వడం, రికార్డులు లేకుండా వాహనాలు నడపడం వంటివి చట్టరీత్యా నేర పరిధిలోకి వస్తాయి అన్నారు. ఆటోలలో పెద్దపెద్ద సౌండ్లతో ఎటువంటి అనుమతులు లేకుండా పాటల బాక్సులను ఏర్పాటు చేయకూడదన్నారు. నిబంధనను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా నిత్యం ప్రయాణాలు సాగించే ఆటో డ్రైవర్లు అనుమానస్పద వ్యక్తులు ఎవరైనా సంచరిస్తే సమాచారం ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా సమాజంలో జరుగుతున్న పలు రకాల మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, మారక ద్రవ్యాలకు బానిసలు కాకూడదని, అక్రమ రవాణాలకు పాల్పడకూడదని కోరారు. సైబర్ నేరాల పట్ల అవగాహన పెంచుకుని సైబర్ నేరాల్లో ఇరుక్కోకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి ఎస్సై ఎల్ దామోదర్ రావు పోలీస్ సిబ్బంది పలువురు ఆటో డ్రైవర్లు యజమానులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే లోకం నాగ మాధవి హామీ

బంటుపల్లిలో మన ప్రజలతో-మన ఎమ్మెల్యే

విశాలాంధ్ర డెంకాడ: మండల కేంద్రంలో నెల్లిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే లోకం నాగ మాధవి గురువారం బంటుపల్లి గ్రామంలో మన ప్రజలతో-మన ఎమ్మెల్యేకార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే గ్రామంలో ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చిన సమస్యల్లో సీసీ రోడ్లుపారిశుద్ధ్య కాలువల (డ్రైన్స్) నిర్మాణం రెవెన్యూ సంబంధిత అంశాలుమంచినీటి పైపులైన్ లీకులు మరియు ఎస్సీ కాలనీలో గృహనిర్మాణ సమస్యలు ఉన్నాయి. ఈ సమస్యలన్నింటినీ వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే మాధవి అక్కడికక్కడే అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే అధికారులకు కాలువ పూడికతీతపై ప్రత్యేక దృష్టి సమస్యల పరిష్కారంలో భాగంగా, బంటుపల్లికి సంబంధించిన ఒక అంశంపై ఎమ్మెల్యే మాధవి అధికారులకు నిర్దిష్ట ఆదేశాలు జారీ చేశారు. డెంకాడ ఎపీఓ మరియు ఈసీ ప్రత్యేకంగా గమనించవలసినది గౌడ్రుపాలెం నుంచి వచ్చే కాలువ మరియు బంటుపల్లి పక్కన భోగాపురం నుంచి వచ్చే కాలువను డీసిల్టింగ్ (పూడికతీత) మరియు క్లీనింగ్ (శుభ్రపరచడం) చేయాలని ఆదేశించారు. వర్క్‌లో చేర్చాలని ఈ కాలువ శుభ్రపరిచే పనులను ఒక ప్రత్యేక వర్క్‌గా ప్లాన్ చేసి, ఇంకార్పొరేట్ చేయాలని కోరారు. ఎన్క్రోచ్‌మెంట్స్ తొలగింపు కాలువ వెంట ఎక్కడైనా ఆక్రమ ణలు (ఎన్క్రోచ్‌మెంట్స్) ఉంటే, వాటిని తొలగించి, అక్కడ లేఅవుట్‌లు ఉన్న కారణంగా స్లాబ్ కల్వర్ట్ కట్టేలా లేదంటే పైపులైన్ వేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారూ అలాగే కాలువలో శుభ్రత ఆవశ్యకత కాలువ శుభ్రం చేయకపోవడం వల్ల గ్రామంలోని చెరువు పాడైపోతోందని, వర్షపు నీరు (వాటర్) కూడా స్వేచ్ఛగా ప్రవహించలేకపోతోందని పేర్కొన్నారు. ప్రాధాన్యతా ప్రాంతం బంటుపల్లి వాటర్ ట్యాంక్ దగ్గర నుంచి భోగాపురం వరకు ఉన్న స్ట్రెచ్‌ను మొట్టమొదటగా క్లీన్ చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. బంటుపల్లి గ్రామం మరియు పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలని, అధికారులు నిబద్ధతతో పనిచేయాలని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు జనసేన నాయకులు చిక్కాల జనార్దన్ రావు పాల శ్రీను గంట్లం సర్పంచ్ రమణ రాజు కూరాకుల మురళి చిక్కాల శేషగిరి సిరికి అప్పారావు తెలుగుదేశం నాయకులు సురేష రవి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మహిళల భద్రతపై అవగాహన

విశాలాంధ్ర-గుర్ల: ఉమెన్ సేఫ్టీలో భాగంగా గుర్ల ప్రభుత్వ కళాశాలను సందర్శించి, శక్తి అప్ గురించి అక్కడి విద్యార్థులకు వివరించిన ఎస్సై పి. నారాయణ రావు వారితో ఆ అప్ ను డౌన్లోడ్ చేయించడం జరిగినది, దీనితో పాటుగా గంజాయి నిర్మూలన మరియు అసాంఘిక కార్యకలాపాలు నివారణకు కళాశాల పరిసరాల ప్రాంతాల్లో మరియు గ్రామాల సరిహద్దు లోని ఉన్న నిర్మానుష్య ప్రదేశాల్లో, తోటలలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుం డా నివారించ దానికి ఆ ప్రదేశాలను డ్రోన్ తో పర్యవేక్షించడమైనది.

ఫొటోలు డిలీట్ చేయకపోతే నీ అంతు చూస్తాం...

మధ్యాహ్న భోజన శాలలో వీధికుక్కలు సంచరిస్తున్న ఫొటోలు తీసినందుకు

విశాలాంధ్ర విలేఖరిపై శాతంవలస ఉపాధ్యాయ సిబ్బంది దౌర్జన్యం

సంఘటనను తీవ్రంగా ఖండించిన మండల విలేకరుల సంఘం

విశాలాంధ్ర-మెరకముడిదాం: మెరకముడిదాం మండలం లో శాతంవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాలలో గురువారం ఉదయం అపరిశుభ్రమైన వాతావరణంలో, వీధి కుక్కల నడుమ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తున్న వైనాన్ని సెల్‌లో ఫోటోలు బంధించిన విశాలాంధ్ర విలేకరిపై అక్కడి ఉపాధ్యాయ సిబ్బంది భౌతికంగా మూకుమ్మడిగా దాడి చేసేందుకు యత్నించారు. అంతేకాక విలేకరి సెల్‌ను లాక్కొని నేలకు కొట్టి, నీ దిక్కున్న కాడ చెప్పుకో అంటూ దురుసుగా ప్రవర్తించారు. దౌర్జన్యానికి పాల్పడ్డారు. పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పాల్సిన గురువులు ఏ స్థాయికి దిగజారారో దీన్నిబట్టి అవగతమవుతుంది. అసలు వీరు ఉపాధ్యాయులా? అన్న సందేహం తలెత్తుతోంది. జరిగిన సంఘటనపై సంబంధిత ఉపాధ్యాయులు తక్షణమే విలేకరులకు క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో జిల్లా, రాష్ట్ర విలేకరుల సంఘం దృష్టికి తీసుకు రావాల్సి వస్తుందని మండల విలేకరుల సంఘం తెలిపింది. దీనిపై మండల విద్యాశాఖ అధికారి ఎంచంద్రశేఖర్ ను విలేకరులు వివరణ కోరగా... ఈ విషయమై మండల విద్యాశాఖ అధికారి ఈ విషయమై లోతుగా ఎంక్వయిరీ చేసి వివరాలు వెల్లడిస్తామన్నారు.

ఉపాధ్యాయ ఉద్యోగులకు పిఎఫ్ బకాయిలు తక్షణం చెల్లించాలి

ఎపిటీఎఫ్ రాష్ట్ర నాయకులు జెసి రాజు

విశాలాంధ్ర-బొబ్బిలి: రాష్ట్ర ప్రభుత్వం. ఉద్యోగ ఉపాధ్యాయులకు 6నెలల కాలంగా పెండింగ్ లో ఉన్న ప్రావడెన్డ్ ఫండ్ బకాయిలను తక్షణమే చెల్లించాలని ఎపిటీఎఫ్ రాష్ట్ర అకడమిక్ కన్వీనర్ జె సి రాజు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఏ పి టి ఎఫ్ కార్యాలయంలో బొబ్బిలి మండల శాఖ అధ్యక్షులు సి హెచ్ జె ప్రవీణ్ కుమార్ నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అత్యవస పరిస్థితుల్లో ఉపయోగపడుతుందన్న ఆశతో నెల నెలా కొంతం మొత్తాన్ని పి ఎఫ్ ఖాతాలో దాచుకుంటున్నాం. వైద్య ఖర్చులకొఱకు,వివాహాల కొరకు, పిల్లల ఫీజులు చెల్లించేందుకు, గృహఅవసరాలకు ఇబ్బందిగా ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయులు పిఎఫ్ లోన్లు, పార్ట్ ఫైనల్స్ మొత్తాలు కొరకు దరఖాస్తు చేసి 6 నెలలు గడుస్తున్నా నేటికి చెల్లించకపోవటం ప్రభుత్వంపై విశ్వాసం సన్నగిల్లుతుం దన్నారు. తీవ్ర అసహనంతో ఉద్యోగ, ఉపాధ్యాయులు ఉన్నారన్నారు. ప్రభుత్వానికి అనేక పర్యాయాలు రాష్ట్ర నాయకత్వం విజ్ఞప్తులు చేసిన ప్రభుత్వం బకాయిలను విడుదల చేయటంలో ఉదాసీనంగా వ్యవహరిస్తుందన్నారు. పి ఎఫ్ చెల్లింపుల పై రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న జాప్యం పై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు నెల నెలా దాచుకున్న పిఎఫ్ డబ్బులు కూడా సకాలంలో చెల్లించక పోవటం దారుణ మన్నారు. వైద్య ఖర్చులు పిల్ల ఫీజులు చెల్లించలేక అప్పులు చేస్తున్నారన్నారు. బొబ్బిలి మండల శాఖ అధ్యక్షులు సి హెచ్ జె ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఒక డి ఏ చెల్లించి ,ఆ డి ఏ బకాయిలు వాయిదాల రూపంలో పి ఎఫ్ ఖాతాలో జమ చేస్తామన్న ప్రభుత్వం మిగిలిన 3 డి ఏ ల సంగతిని మర్చిపోయిందని అన్నారు.కేంద్రప్రభుత్వ ఉద్యోగులకు కేంద్రప్రభుత్వం వేతన సవరణ కమిటీ ని నియమించిందని ,కానీ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు11వ పిఆర్‌సి గడువతేదీ రెండు సంవత్సరాలు అవుతున్నా నేటికి పిఆర్‌సి కమిషన్ ను నియమించక పోవటం, మధ్యంతర భృతి ప్రకటించక పోవటం ఉద్యోగ, ఉపాధ్యాయుల యెడల పక్షపాతం చూపటమేనని అన్నారు.పి ఎఫ్ బకాయిలు,పార్ట్ ఫైనల్స్ ను తక్షణమే చెల్లించాలని, మధ్యంతర భృతిని ప్రకటించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఎపిటీఎఫ్ సభ్యులు చిన్నారావు, జి సిహెచ్ జి శర్మ,కృష్ణ మోహన్ యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల పచ్చదన-పరిశుభ్రతకై శిక్షణ

విశాలాంధ్ర-వేపాడ : గ్రామాల్లో అభివృద్ధి పరిశుభ్రతపై మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సిహెచ్ సూర్యనారాయణ ఆధ్వర్యంలో పచ్చదనం మరియు పరిశుభ్రమైన గ్రామ నిర్మాణంపై నిర్వహిస్తున్న మూడు రోజుల శిక్షణా కార్యక్రమంలో రెండో రోజు వేలుగు సిబ్బందికి ప్రత్యేక శిక్షణ అందించారు.ఈ సందర్భంగా బహిరంగ మలవిసర్జన పూర్తిగా నిరోధించాలని, అది గ్రామ ఆరోగ్య వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుందని అధికారులు తెలిపారు. పరిశుభ్రమైన పరిసరాలు అనారోగ్యానికి దూరం చేస్తాయని, ప్రతి ఒక్కరు తమ ఇళ్ల చుట్టుపక్కల శుభ్రత పాటించాలని సూచించారు. మొక్కలు నాటడం ద్వారా గ్రామాలలో పచ్చదనం పెంపొందుతుందని, వాయు కాలుష్యాన్ని తగ్గించవచ్చని ఈ కార్యక్రమంలో వక్తలు చెప్పారు. గ్రామాల్లో పరిశుభ్రత, పచ్చదనంపై అవగాహన పెంచడం ద్వారా ఆరోగ్య జీవన విధానాన్ని సాధ్యమని పేర్కొన్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు (సతీష్), వైస్ ఎంపీపీ అడపా ఈశ్వర రావు, డిప్యూటీ ఎంపీడీఓ రవికుమార్, స్వచ్ఛ భారత్ మండల్ రిసోర్స్ కోఆర్డినేటర్,జి. రాంబాబు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

భోగాపురంలో అవంతి టెక్నాలజికల్ అకాడమీలో గ్రంథాలయ వార్షికోత్సవాలు

విశాలాంధ్ర-భోగాపురం: మండలంలో కవులు వాడ గ్రామంలోని అవంతి రీసెర్చ్ అండ్ టెక్నాలాజికల్ అకాడమీలో జాతీయ గ్రంథాలయ వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కే. భాస్కరరావు గ్రంథాలయ పితామహుడు డా. సి. రంగరాజన్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి దీపప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ ప్రాముఖ్యతను వివరిస్తూ పుస్తకాలు విజ్ఞానానికి మార్గదర్శకాలని, విద్యార్థులకు అవి విజయానికి మెట్లని అన్నారు. సీఎస్ఈ హెచ్ఓడి బి. శైలజ, లైబ్రేరియన్ వి. శ్రీనివాసరావు తదితరులు గ్రంథాలయాల విలువపై మాట్లాడారు. విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రతినిధులు, విభాగాధిపతులు, అధ్యాపకులు, బోధన-బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

అనధికార లే అవుట్లను అనుమతించబోము...

విశాలాంధ్ర-విజయనగరం : అనధికార లే అవుట్లను అనుమతించబోమని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య స్పష్టం చేశారు .ఆయన ఆదేశాలతో ప్రణాళిక సిబ్బంది ఈరోజు నగరంలోని కే ఎల్ పురం ప్రాంతంలో అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన లేఅవుట్ హద్దు రాళ్ళను తొలగించి వేశారు. అలాగే ప్రధాన రహదారి హద్దులను ఆక్రమించి వేసిన సిమెంట్ పోల్స్ ను, ఫెన్సింగ్ తీగలను తొలగించి వేశారు. ఈ సందర్భంగా కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ లే అవుట్లు వేయాలంటే తప్పనిసరిగా ప్రణాళిక విభాగం నుండి అనుమతులు తీసుకోవాల్సిందేనని చెప్పారు. అయితే కొందరు ప్రభుత్వ ఆదేశాలను బేఖాతరు చేస్తూ అనధికారికంగా లే అవుట్లు వేస్తున్నట్లు గుర్తించామన్నారు. క్షేత్రస్థాయి పర్యటనలో తెలుసుకున్న అంశాలను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని ప్రణాళిక విభాగ అధికారులు, సిబ్బందికి ఆదేశించామన్నారు. దీంతో ఈరోజు కే ఎల్ పురం లో అనధికారికంగా ఏర్పాటు చేసిన లేఅవుట్ ను తొలగించామన్నారు. నోటీసులు కూడా జారీ చేస్తామన్నారు.

టిడ్కో, జగనన్న ఇళ్లకు మోక్షం ఎప్పుడు ?

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న

విశాలాంధ్ర-బొబ్బిలి: పట్టణం పరిధిలో ఉన్న రామందొర వలస గ్రామ సమీపాన ఉన్నటువంటి టిడ్కో ఇల్లు. మరియు వైయస్సార్ ప్రభుత్వం అధికారంలో ఉండేటప్పుడు జగనన్న ఇల్లు కు మోక్షం కలిగేది ఎప్పుడని సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న. మునకాల శ్రీనివాస్ లు కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం టిడ్కో ఇల్లును. వైసిపి ప్రభుత్వం కట్టించిన ఇల్లును సిపిఐ పార్టీ బృందం పరిశీలించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్నటువంటి టిడ్కో మరియు జగన్మోహన్ రెడ్డి గారు ప్రభుత్వం హాయంలో నిర్మించిన ఇల్లు ను తక్షణమే పూర్తి నిర్మాణం చేపట్టి మౌలిక సదుపాయాలు కల్పించి లబ్ధిదారులకు అందజేయాలని అన్నారు. 2014-19 మధ్యలో టీడీపీ అధికారంలో ఉన్నపుడు ప్రవేశపెట్టిన టిడ్కో ఇళ్ళ పథకం కోసం.ఎందరో పేద,మధ్య తరగతి వారు రూ25,000/- డిపాజిట్ గా కట్టియున్నారు.. దాదాపు 70-80% నిర్మాణం కూడా టీడీపీ ప్రభుత్వం పూర్తి 70% వరకు పూర్తయ్యాయని చేసిందని. వైయస్సార్ ప్రభుత్వం ఇచ్చిన ఇల్లు కూడా 70% వరకు పూర్తయ్యాయని సందర్భంగా గుర్తు చేశారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి పేదల సొంతింటి కలను నిజం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ నాయకులు పొడుగు అశోక్. సూర్యనారాయణ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన టీడీపీ యువనేత కిమిడి రామమల్లిక్ నాయుడు

విశాలాంధ్ర-గుర్ల: మండలంలో తెట్టంగి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ప్రారంభించారు.రైతన్నల కోసం పంట చేతికొచ్చిన ఈ కీలక సమయంలో, దళారుల దోపిడీని అరికట్టి, రైతులకు మద్దతు ధర దక్కేలా చూడటం ఈ కేంద్రం ముఖ్య ఉద్దేశం అన్నారు.కష్టకాలంలో రైతుల పక్షాన కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ఉంటుందనడానికి ఈ ప్రారంభోత్సవం ఒక నిదర్శనం. ప్రజల సమస్యల పరిష్కారంలో యువ నాయకత్వం ఎంత చురుగ్గా ఉందో ఈ కార్యక్రమం చాటుతోంది.ఈ సందర్భంగా యువనేత రామ మల్లిక్ నాయుడు మాట్లాడుతూ.తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ రైతుల పక్షపాతి. కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర దక్కడం ప్రతి రైతు హక్కు. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు సూచనలతో ఈ కొనుగోలు కేంద్రం ద్వారా ప్రతి గింజా కొనుగోలు చేసి, త్వరితగతిన నగదు చెల్లింపులు జరిగేలా చూస్తాం. రైతన్నల సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ అందుబాటులో ఉంటాను," అని భరోసా ఇచ్చారు.లక్ష్యం: దళారులు లేకుండా నేరుగా ప్రభుత్వ మద్దతు ధరతో ధాన్యం కొనుగోలు. లాభం: రైతులకు ఆర్థికంగా ఉపశమనం, మోసాలు లేని పారదర్శక లావాదేవీలు. స్థానిక నాయకులు, కార్యకర్తలు రైతులకు సహాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నారు.ఈ కార్యక్రమంలో తెదేపా నేతలు వెన్నె సన్యాసినాయుడు, సొసైటీ చైర్మన్ కిరణ్ కుమార్, పార్టీ అధ్యక్షుడు సి. హెచ్ .మహేశ్వరరావు, తాసిల్దార్ ఆదిలక్ష్మి, మండల వ్యవసాయ శాఖ అధికారి తిరుపతరావు, తదితరులు పాల్గొన్నారు.

మహారాజా కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో జాబ్ మేళా

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: మహారాజా కాలేజ్ ఆఫ్ ఫార్మసీ, ప్రాంగణంలో ఈ నెల 22 (శనివారం) ఉదయం 8:30 గంటలకు విశాఖపట్నంకు చెందిన ఫైజర్ ఫార్మా హెల్త్ కేర్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో క్యాంపస్ జాబ్ మేళా/ఉద్యోగ నియామక కార్యక్రమం నిర్వహించబడుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రామయ్య , ట్రైనింగ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ కృష్ణరాజు తెలిపారు.ఈ నియామక డ్రైవ్లో 2024 , 2025 సంవత్సరాలలో డీ.ఫార్మసీ కోర్సును పూర్తి చేసిన అభ్యర్థులు మాత్రమే అర్హులని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ రెజ్యూమే, విద్యార్హత సర్టిఫికెట్ల జిరాక్స్ ప్రతులు, ఆధార్ కార్డు మరియు రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు వెంట తీసుకుని హాజరుకావాలని కళాశాల అధికారులు సూచించారు.ఈ అవకాశాన్ని అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు

గ్రంథాలయ వారోత్సవాలకు విశేష స్పందన

విశాలాంధ్ర – బొబ్బిలి : పట్టణం జండా మహల్ జంక్షన్ వద్ద శాఖ గ్రంథాలయం లో 58వ గ్రంథాలయ వారోత్సవాలు ఈనెల 14 నుండి 20 వరకు గురువారం వరకు గ్రంథాలయ అధికారిణి ఎస్ స్వర్ణ కుమారి ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలకు విద్యార్థులు పాఠకులు నుండి విశేష స్పందన లభించింది. గురువారం ముగింపు వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కే విజయ గౌరీ, విజేత స్కూల్ తెలుగు టీచర్ ఎం వి వరలక్ష్మి , జె చంటి ల చేతులు మీదుగా బహుమతులు ప్రధానం చేశారు.

ఇతర వర్గాలతో సమానంగా ఎస్సీలు ఎదగాలి

వారికి సంక్షేమ పథకాలు సక్రమంగా అందాలి

రాష్ట్ర ఎస్సి కమిషన్ ఛైర్మన్ కెఎస్ జవహర్

జిల్లాలో విస్తృత పర్యటన

విశాలాంధ్ర -విజయనగరం: ఎస్సీలపట్ల సానుభూతి కాకుండా, వారి బాధలను మనస్ఫూర్తిగా అర్థం చేసుకొని సహానుభూతి చూపించాలని రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కెఎస్ జవహర్ కోరారు. ఇతర వర్గాలతో సమానంగా ఈ 15 శాతం జనాభా కూడా అభివృద్ధి చెందేందుకు ప్రతీఒక్కరూ సహకారం అందించాలని సూచించారు. కమిషన్ సెక్రటరీ ఎస్.చినరాముడుతో కలిసి ఛైర్‌పర్సన్ జవహర్ గురువారం జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. కమిషన్‌కు కలెక్టరేట్ వద్ద అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. జిల్లా కలెక్టర్ ఎస్.రాం సుందర్ రెడ్డి, ఎస్పి ఏఆర్ దామోదర్‌తో కలెక్టర్ ఛాంబర్లో సమావేశమై వివిధ అంశాలపై చర్చించారు. అంతకు ముందు స్థానిక జిల్లా పరిషత్ అతిధిగృహంలో ప్రజలనుంచి వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 45 వినతులు అందాయి. మధ్యాహ్నం వివిధ శాఖల అధికారులతో కలెక్టరేట్లో సమీక్షా సమావేశాన్ని నిర్వహించి, ఎస్సీల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాల అమలుతీరును తెలుకున్నారు. అనంతరం వివిధ ప్రాంతాల్లో పర్యటించి, క్షేత్రస్థాయి పరిస్థితులను ఛైర్‌పర్సన్ పరిశీలించారు. సమీక్షా సమావేశంలో ఛైర్‌పర్సన్ జవహర్ మాట్లాడుతూ, సంగీత సాహిత్యాలకు నిలయమైన విజయనగరం జిల్లాపై తనకు ప్రత్యేక అభిమానం ఉందని అన్నారు. జనాభాలో సుమారు 15 శాతంగా ఉన్న ఎస్సీలకు భరోసా కల్పించాలని, వారికి సామాజిక న్యాయంతోపాటు అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు అందేలా చూడాలని సూచించారు. అట్రాసిటీ కేసులపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడమే కాకుండా, గాయపడిన వారి మనసులకు స్వాంతన చేకూర్చాలని కోరారు. ఎన్నో సామాజిక ఉద్యమాలు జరిగిన ఈ ప్రాంతంలో కూడా ఎస్సీల పట్ల వివక్షత కొనసాగుతుండటం బాధాకరమని పేర్కొన్నారు. ఈ పరిస్థితి మారేందుకు అవసరమైన అన్ని రకాల చర్యలనూ తీసుకోవాలని యంత్రాంగాన్ని ఆదేశించారు. వారికి విద్య, వైద్యం, చక్కని ఆహారం అందేలా చూడాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల్లో కూడా ఎస్సీలకు తమ వాటా దక్కేలా కృషి చేయాలన్నారు. ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం పొందుతున్న ప్రయివేటు విద్యాసంస్థల్లో కూడా ఎస్సీలకు రిజర్వేషన్ అమలు చేయాల్సిందేనని స్పష్టం చేశారు. అధికారులు క్షేత్రస్థాయిలో ఎక్కువగా పర్యటిస్తూ, పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనించాలని సూచించారు. ఆర్‌డిఓ, డిఎస్‌పి స్థాయి అధికారులు ఎస్సి బాలుర హాస్టళ్లను తరచూ తనిఖీ చేయాలని ఆదేశించారు. కమిషన్ కార్యదర్శి చినరాముడు మాట్లాడుతూ, దళితులనుంచి వచ్చే ఫిర్యాదుల్లో ఎక్కువ శాతం భూములకు సంబంధించినవే వస్తున్నాయని చెప్పారు. వారి సమస్యలకు వీలైనంత త్వరగా పరిష్కారం చూపాలని, చూపలేని పక్షంలో కారణాలను సవివరంగా తెలియజేసి, పరిష్కార మార్గం చూపించాలని సూచించారు. కులం పేరుతో దూషిస్తున్నారన్న కేసులు ఈ ప్రాంతంలో ఎక్కువగా వస్తున్నాయని, వీటిని అరికట్టాలని కోరారు. ఎస్సీల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని, అందువల్లే కమిషన్ కు తొలిసారిగా ఒక ఐఏఎస్ అధికారిని కార్యదర్శిగా నియమించిందని తెలిపారు. జిల్లాలో విజిలెన్స్ అండ్ మోనటరింగ్ కమిటీ సమావేశాలు, సివిల్ రైట్స్ డే నిర్వహణ చక్కగా జరుగుతోందని అభినందించారు. కమిషన్ ఆదేశాలపై జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి స్పందిస్తూ, 15 రోజుల్లో తగిన చర్యలను తీసుకుంటామని తెలిపారు. పిజిఆర్ఎస్ లో పింఛన్ దారుల సంతృప్తే ముఖ్యంగా వివిధ చర్యలను తీసుకుంటున్నామని చెప్పారు. దీనిలో భాగంగా అసంతృప్తి వ్యక్తం చేసిన ఫిర్యాదుదారులను మండల ప్రత్యేకాధికారులు నేరుగా సంప్రదించి, వారి సమస్య పరిష్కారానికి కృషి చేయడం జరుగుతోందని వివరించారు. అవుట్‌సోర్సింగ్ ఉద్యోగాల్లో ఎస్సీల వివరాలను అందజేస్తామని చెప్పారు. పారిశుధ్యం, త్రాగునీటిపై ప్రత్యేక దృష్టి పెట్టామని, అన్ని పాఠశాలల్లో ఆర్ఓ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకున్నామని వివరించారు. అదేవిధంగా ప్రతీనెలా హాస్టళ్లు, పాఠశాలలను సందర్శించి మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేస్తున్నామని తెలిపారు. జిల్లా ఎస్‌పి ఏఆర్ దామోదర్ మాట్లాడుతూ, జిల్లాలో అట్రాసిటీ కేసుల విషయంలో ప్రత్యేక దృష్టి పెడుతూ బాధితులకు న్యాయం అందేవిధంగా కృషి చేస్తున్నామని చెప్పారు. ఎస్‌సి కాలనీలు, దళిత వాడల్లో తరచూ పర్యటిస్తూ వారికి భరోసా కల్పించేందుకు తమ శాఖ పరంగా ప్రయ్నతం చేస్తున్నామని తెలిపారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్.సేధు మాధవన్, ఏఎస్‌పి సౌమ్యలత, డిఆర్ఓ ఎస్.శ్రీనివాసమూర్తి, సాంఘిక సంక్షేమశాఖ డిడి అన్నపూర్ణ, ఎస్సీ కార్పొరేషన్ ఇడి వెంకటేశ్వర్రావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఏకగ్రతతో విద్యను అభ్యసించాలి ఎంపీడీవో సురేష్

విశాలాంధ్ర-చీపురుపల్లి: ప్రతి ఒక్క విద్యార్థి ఏకగ్రతతో విద్యను అభ్యసించడం ద్వారా ఉత్తమ ఫలితాలు సాధించగలరని చీపురుపల్లి ఎంపీడీవో ఐ సురేష్ అన్నారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సందర్భంగా చీపురుపల్లి శాఖ గ్రంథాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చదివిన సమయం తక్కువగా ఉన్నప్పటికీ ఏకగ్రతతో చదివి భవిష్యత్తులో ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన వివిధ రకాల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ఈ సందర్భంగా ఆయన చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి బూసి నాయుడు, లైబ్రేరియన్ ఎం ఉషారాణి మాట్లాడుతూ విద్యార్థులు తరగతి పాఠాలతో పాటు గ్రంథాలయంలో గల పుస్తకాలను చదువుకోవడం వలన భవిష్యత్తులో పోటీ పరీక్షలను సులువుగా ఎదుర్కో గలరన్నారు. గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిబ్బంది, విద్యాశాఖ సిబ్బంది, గ్రంథాలయ పాఠకులు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

పుస్తక పఠనం పై మక్కువ చూపండి ఎంపీడీవో రామకృష్ణ

విశాలాంధ్ర-బాడంగి: పుస్తక పఠనం పై విద్యార్థులంతా మక్కువ చూపాలని ఎంపీడీవో రామకృష్ణ అన్నారు. స్థానిక గ్రంథాలయంలో ఘనంగా జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు వేడుకలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తకాల ద్వారా ఎన్నో విజ్ఞానాలు వినోదాలు తెలుసుకోవడానికి అవకాశం ఉందన్నారు. పరిపూర్ణ వ్యక్తిత్వ వికాసం కోసం పుస్తకం దోహద పడుతుందన్నారు. విద్యార్థి దశలో మంచి లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని ప్రణాళిక బద్ధంగా చదువుకోవాలని అన్నారు. వారోత్సవాల భాగంగా వివిధ పోటీల్లో ప్రథమ ద్వితీయ ,తృతీయ, స్థానాలు పొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి ఆరు దుర్గాప్రసాద్,, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు రవిబాబు, ఎంఈఓ రాజేశ్వరి, సర్పంచ్ కండి రమేష్, బాడంగి హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు దత్తి సత్యనారాయణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ పరిస్థితి సభ్యులు రౌతు రామ్మూర్తి నాయుడు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విజయకుమారి తో పాటు పలువురు అధికారులు నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

జి.సి.ఎస్.ఆర్ కళాశాలలో రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-రాజాం:ఎన్.సి.సి 77వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జి.సి.ఎస్.ఆర్ కళాశాలలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిఎంఆర్ కేర్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ దామెర రాజేంద్ర ముఖ్య అతిథిగా విచ్చేసి, విద్యార్థులకు రక్తదాన ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ"ప్రస్తుత కాలంలో ప్రతి మనిషి రక్తదాన గొప్పతనాన్ని అర్థం చేసుకుని ముందుకు వస్తే, అది అనేక మంది ప్రాణాలను రక్షించగల పవిత్ర సేవ అవుతుంది. రక్తం అందుబాటులో ఉండటం అత్యవసర సందర్భాల్లో ఎన్నో కుటుంబాలను కన్నీటి బాధ నుండి కాపాడుతుంది" అని విద్యార్థులకు సందేశం ఇచ్చారు. అనంతరం సుమారు 40 మంది ఎన్.సి.సి క్యాడెట్లు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, జిఎంఆర్ కేర్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంకుకు రక్తదానం చేశారు. యువతలో ఉన్న సేవాభావం ప్రశంసనీయమని నిర్వాహకులు అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. పురుషోత్తమరావు, కెప్టెన్ ఎస్. వెంకట్రావు, ఎన్.సి.సి కేర్ టేకర్ అల్లాడ కృష్ణారావు తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు

విశాలాంధ్ర-తెర్లాం: తెర్లాం శాఖా గ్రంథాలయం లో గురువారం 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగిశాయి. ఈ కార్యక్రమానికి విచ్చేసిన స్థానిక మండల ఎస్ ఐ సాగరబాబు మరియు స్థానిక మండల ఎం ఈ ఓ జే. తిర్నాద్ మాట్లాడుతూ ఈ ప్రపంచం లో అత్యంత ప్రధానమైనది జ్ఞానం . ఈ జ్ఞానాన్ని మించిన సంపద లేదు ఈ జ్ఞానం ఎవరికి వారు సంపాదించుకోవలసిందే.అదే పుస్తకాల ద్వారా మాత్రమే . అట్టి పుస్తకాలు నిలయమే గ్రంథాలయాలు కాబట్టి ప్రతి విద్యార్థి గ్రంథాలయాలను ఉపయోగించుకోవాలి . తదుపరి స్థానిక గ్రంథాలయం అధికారి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి గ్రంథాలయం లో మెంబర్ షిప్ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ఎస్. ఐ సాగరబాబు , స్థానిక మండల విద్యాధికారి జే.త్రినాథరావు , రిటైర్డు ఎం ఈ ఓ సత్యన్నారాయణ , రిటైర్డు తెలుగు టీచర్ , స్థానిక హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎస్.ఎస్.రమేష్ , హైస్కూలు పి. ఈ. టీ రమాదేవి , నెమలం హైస్కూల్ క్రాఫ్ట్ టీచర్ కే. విస్సు, పై వారు చేతుల మీదగా విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి 45 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అని స్థానిక గ్రంథాలయం అధికారి సి.హెచ్ . కృష్ణ. మూర్తి తెలిపారు.

శ్రద్ధగా చదివితే ఎలాంటి పరీక్ష లోనైనా ప్రతిభ కనబరచవచ్చు ఎస్సై నవీన్ పడాల్

విశాలాంధ్ర-లక్కవరపుకోట:శ్రద్ధగా చదివితే ఎలాంటి పరీక్షల్లోనైనా ప్రతిభ కనబరచవచ్చునని స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ఐ సిహెచ్ నవీన్ పడాల్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయంలో ఈనెల 14 నుంచి 20 వరకు జరుగుతున్న 58 గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని పోలీస్ పోటీ పరీక్షలలో గెలుపొందిన నలుగురు విద్యార్థులకు అభినందించి బహుమతులు ప్రధానం చేశారు. ఈ గ్రంథాలయ వారోత్సవాలలో వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు స్వప్న, శాఖ గ్రంథాలయఅధికారి బీ మేరీ నిర్మల, పాఠకులుతదితరులు పాల్గొన్నారు

ఘనంగా ముగిసిన 58వ జాతీయ గ్రంథాలయ

విశాలాంధ్ర - వేపాడ : మండల కేంద్రమైన వేపాడ గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలుగురువారఘనంగా ముగిశాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీఓ సిహెచ్.సూర్యనారాయణ,మండలవిద్యాశాఖాధికారిలునాగభూషణరావు,పి.బాలభాస్కరావు,హజరయ్యారు.ముందుగా,ఎంపీడీఓ సూర్యనారాయణ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరంఅయన మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో గ్రంథాలయాల కీలక పాత్రను, అంబేద్కర్ వంటి మహనీయుల జీవితాలనుప్రభావితంచేసినగ్రంథాలయవిలువలనువిద్యార్థులకువెల్లడించారు.మహనీయుల అడుగుజాడల్లోనడవాలంటేగ్రంథాలయాలేమార్గవనిఅన్నారు.అలాగే,ఎంఈఓలు నాగభూషణ రావు,బాలభాస్కర్‌రావులుమాట్లాడుతూ,విద్యార్థులచిన్నప్పటినుంచేగ్రంథాలయాలపట్లఆసక్తి,పెంపొందించుకోవాలని, విస్తృతంగా గ్రంథాలయ వనరులను వినియోగించుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. గ్రంథాలయ అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.విద్యార్థులు ప్రతిరోజూ కొంత సమయం గ్రంథాలయానికి కేటాయించాలని, పఠనం ద్వారా వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని చెప్పారు.వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన క్విజ్, వ్యాసరచన పోటీల్లో విజేతలైన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమానికి గ్రంథాలయ అధికారి ఎం.చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో ఏ.పి మోడల్ స్కూల్ సిబ్బంది, బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాల సిబ్బంది,

ఎస్.కోట నియోజకవర్గంలో అభివృద్ధి పండుగలు

-శంకుస్థాపన-ప్రారంభోత్సవాలకు ఎంపీ శ్రీభరత్ రాక

-ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి

విశాలాంధ్ర -వేపాడ : ఎస్.కోట నియోజకవర్గంలో శుక్రవారం అభివృద్ధి శంకారవాలతో నిండిపోనుందని ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి తెలిపారు.పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలలో ఎంపీ మతుకుమిల్లి శ్రీభరత్ ముఖ్య అతిథిగా పాల్గొననున్నట్లు చెప్పారు. కార్యక్రమ వివరాలు ఇలా ఉన్నాయి ఉదయం 9 గంటలకు ఎల్.కోట మండలం రంగారాయపురం గ్రామంలో అంగన్వాడీ భవన ప్రారంభోత్సవం. ఉదయం 10 గం.లకు ఎస్.కోట మండలంలోని శివరామరాజుపేట గ్రామంలో బీటీ రోడ్డు శంకుస్థాపన. ఉదయం 10.30 గంటలకు ఎస్.కోట మండల కేంద్రంలోని ఎంఈఓ ఆఫీస్ వద్ద ఎంఆర్సీ భవన నిర్మాణ శంకుస్థాపన. ఉదయం 10.45 గంటలకు ఎస్ కోటలో ఎస్సీ హాస్టల్ నిర్మాణంకు శంకుస్థాపన, ఉదయం 11.15 గంటలకు ఎస్.కోట మండలంలోని ఉసిరి గ్రామంలో కల్వర్ట్ ప్రారంభోత్సవం. ఉదయం 11.45 గంలకు వేపాడ మండలం ముకుందపురం గ్రామంలో బ్రిడ్జ్ ప్రారంభోత్సవం. మధ్యాహ్నం12.15 గంటలకు వేపాడ మండలం కరకవలస గ్రామంలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణ శంకుస్థాపన. మధ్యాహ్నం 1.30 గంటలకు కొత్తవలస మండలం అర్ధన్నపాలెంలోని ప్రగతి ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్ విద్యార్థులతో ఎంపీ శ్రీభరత్ ముఖాముఖీ.ఈ అభివృద్ధి పర్వంలో కూటమి పార్టీల నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే లలిత

ఉన్నత శిఖరాలకు బాటలు వేసే మార్గదర్శి మంచి పుస్తకం

విశాలాంధ్ర -విజయనగరం టౌన్:ఉన్నత శిఖరాలకు బాటలు వేసే మార్గదర్శి మంచి పుస్తకం అని , పుస్తక పఠనం వల్ల బుద్ధి కుశలత ఏకాగ్రత పెరుగుతుందని ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం విజయనగరం జిల్లా శాఖ అధ్యక్షులు సముద్రాల గురు ప్రసాద్ పేర్కొన్నారు .సీతం కళాశాల బుక్ రీడర్స్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన పుస్తక సమీక్ష పోటీల్లో సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ అసిస్టెంట్ లైబ్రేరియన్ డాక్టర్ నారాయణ తో పాటు న్యాయ నిర్నేత గా పాల్గొని మాట్లాడుతూ పుస్తక పఠనం మనసుని వికసింప చేస్తుందని మనోవికాసాన్ని పెంచుతుందని గతాన్ని వర్తమానానికి ,వర్తమానాన్ని భవిష్యత్తుకు అనుసంధానం చేసే అద్భుత శక్తి పుస్తకం అని అన్నారు పోటీలలో అధ్యాపక విభాగంలో ఎం. ప్రసన్న ,విద్యార్థి విభాగంలో జి ఉమా దాక్షాయిని విజేతగా నిలిచారు .గత ఏడాది కాలంలో వివిధ రంగాలలో ప్రతిభను కనబరిచిన 30 మంది విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం జిల్లా శాఖ అధ్యక్షులు సముద్రాల గురు ప్రసాద్ , కాలేజ్ డైరెక్టర్ డాక్టర్ ఎం శశిభూషణరావు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డివి రామ్మూర్తి ,కుసుమంచి సుబ్బారావులతో కలిసి ప్రశంసా పత్రాలను అందజేశారు .

భగవాన్ శ్రీసత్యసాయి శత జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే కోళ్ల

విశాలాంధ్ర - కొత్తవలస : కొత్తవలస మండల కేంద్రంలో గల రైల్వే స్టేషన్ వద్దనున్న భగవాన్ శ్రీ సత్యసాయి బాబా మందిరంలో శ్రీసత్యసాయి సేవాసమితి కన్వీనర్ పొట్నూరు రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన బాబా శతజయంతి ఉత్సవాల్లో భాగంగా గురువారం జరిగిన వేడుకల్లో ఎస్.కోట శాసన సభ్యురాలు కోళ్ల లలిత కుమారి ప్రత్యేక అతిధిగా పాల్గొన్నారు. బాబా భక్తులందరు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలుకారు. ముందుగా ఎమ్మెల్యే సత్యసాయి బాబావారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, హారతినిచ్చారు. శత జయంతి ఉత్సవాలలో భాగంగా సమితి సభ్యులు, భక్తులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పేద ప్రజలకు 11 రకాల నిత్యవసర సరుకులను ఎమ్మెల్యే చేతులమీదుగా పంపిణీ చేశారు. బాబా శత జయంతి వేడుకల్లో పాల్గొనడం తాను అదృష్టంగా భావిస్తున్నానని ఎమ్మెల్యే అన్నారు. భక్తి మార్గం... ప్రేమ తత్త్వంతో పాటూ ఆమహనీయుని సేవా కార్యక్రమాలకు ఎల్లలు లేవని, ఆయన సమాజానికి సూచించిన మార్గం స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ప్రజలకు మంచినీరు, ఉన్నత విద్య, మెరుగైన వైద్యం వంటి ఎనలేని సేవలు నేటికీ అందిస్తూ ఆదర్శంగా ప్రజల గుండెల్లో నిలిచారని గుర్తుచేశారు. అనంతరం ఎమ్మెల్యే కు సమితి ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో దాసరి కార్పొరేషన్ చైర్మన్ పొట్నూరు వెంకటరత్నాజీ, పిఎసిఎస్ చైర్మన్, మండలపార్టీ అధ్యక్షులు కోళ్ల శ్రీను, ఏఎంసి డైరెక్టర్ ములగపాక త్రినాథ్, మాజీ ఎంపీపీ గొరపల్లి శివ, కొత్తవలస మేజర్ పంచాయతీ మాజీ సర్పంచులు కోరుపోలు అప్పారావు, గొరపల్లి రాము, టీడిపి నాయకులు కనకాల శివ, బొబ్బిలి అప్పారావు మాస్టర్, బంగారు రమేష్, పిల్లా అప్పలరాజు, పోలమరశెట్టి జగ్గారావు, అమరపల్లి శ్రీను, పంచదార్ల శ్రీను, పొలమరశెట్టి చిన్నప్ప, సమితి సభ్యులు పాల్గొన్నారు.

బాల్య దశలోనే విద్యార్థులందరూ పుస్తకాలు చదవడం

ఎంఈఓ విజయకుమారి

విశాలాంధ్ర - గంట్యాడ: విద్యార్థులందరూ బాల్య దశలోనే పుస్తకాలు చదవడం నేర్చుకోవాలని గంట్యాడ మండలంలోని స్థానిక శాఖ గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సభకు ముఖ్య అతిథిగా హాజరైన గంట్యాడ మండల విద్యాశాఖ అధికారిని 1 ఎం. విజయ కుమారి పేర్కొన్నారు. గంట్యాడ శాఖ గ్రంథాలయంలో ఈ వారం రోజులపాటు జరిగిన వివిధ కార్యక్రమాల గురించి గ్రంథాలయ అధికారి కే శ్రీనివాస్ వివరించారు. ఎం విజయ్ కుమారి మాట్లాడుతూ పిల్లలందరూ కూడా పాఠ్యపుస్తకాలతో పాటు నీతి కథలు పుస్తకాలు కూడా చదవాలని అవి గ్రంథాలయాల్లో ఉంటాయని మీ సెలవు రోజుల్లో సందర్శించి చదవాలని పిలుపునిచ్చారు. రిటైర్డ్ గంట్యాడ శాఖ గ్రంథాలయ అధికారి బి రామభద్ర రాజు మాట్లాడుతూ ప్రభుత్వం పిల్లలు, పెద్దల కోసం అన్ని రకాల పుస్తకాలను గ్రంథాలయాల్లో అందుబాటులో ఉంచుతుందని గ్రామంలో ఉన్న ప్రజలందరూ కూడా సందర్శించే పుస్తకాలను వినియోగించుకోవాలని కోరారు. అనంతరం ఈ వారం రోజులపాటు వివిధ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారికి ముఖ్య అతిథులు చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు, బహుమతులు ఇవ్వడం జరిగింది.

కుష్టు వ్యాధిగ్రస్తులను ప్రారంభ దశలోనే గుర్తించాలి

డి.పి.ఎం.ఓ.ఎల్ అప్పలస్వామి

విశాలాంధ్ర – కొత్తవలస : వియ్యంపేట పి.హెచ్.సి పరిధిలో గల ముసిరాం , తుమ్మికాపల్లి ,సీతంపేట, గ్రామాలలో ఎల్.సి.డి.సి సర్వేలో భాగంగా మెడికల్ ఆఫీసర్ డా.గోపాలకృష్ణతో కలిసి ఇంటింటి సర్వేని పరిశీలించి అనుమానిత కేసులను పరీక్షించి నిర్ధారించారు. ఆశ కార్యకర్తలు, వాలంటీర్స్, ఇంటింటి సర్వే పక్కాగా నిర్వహించి సస్పెక్టెడ్ కేసులను ఐడెంటిఫై చేయాలని, కుష్టు వ్యాధి వ్యాప్తి, వ్యాధి లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలు, ప్రజలకు ఆడియో , వీడియో, కరపత్రాలు ద్వారా ఐ.ఈ.సి ద్వారా అవగాహన కల్పించాలని తెలిపారు. సమాజంలో కుష్టు వ్యాధిపై ఉన్న వివక్ష, అపోహలను తొలగించాలని తెలిపారు. కుష్టు వ్యాధి నిర్ధారణ ఐతే అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా ఎం.డి.టి మందు దొరుకుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లేప్రోసి నోడల్ పర్సన్ ఎం.ఈశ్వరావు, హెల్త్ అసిస్టెంట్ సత్యారావు, ఎం.ఎల్.హెచ్.పి కామేశ్వరి, ధనలక్ష్మి ఏ.ఎన్.ఎం గౌరీ, సుగుణ,ఆశ వర్కర్స్ విజయలక్ష్మి, జగదీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మద్యం విక్రయాలపై తనిఖీలు

విశాలాంధ్ర -మెంటాడ:మెంటాడ మండలంలో అక్రమ మద్యం విక్రయాలపై ఎక్సైజ్ శాఖ కఠిన చర్యలు కొనసాగుతున్నాయి. గురువారం నిర్వహించిన ప్రత్యేక దాడుల్లో గజపతినగరం ఎక్సైజ్ స్టేషన్ సీఐ జె. జనార్ధనరావు ఆధ్వర్యంలోని బృందం అమరాయవలస గ్రామంలో అక్రమ మద్యం విక్రయిస్తున్న ఒకవ్యక్తిని పట్టుకుని అతడి వద్ద నుంచి ఆరు మద్యం సీసాలు స్వాధీనం చేసుకోగా, నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు అధికారులు వెల్లడించారు.ఈ సందర్భంగా సీఐ జనార్ధనరావు మాట్లాడుతూ,"గత సంవత్సరం అక్టోబర్ నుండి ఇప్పటి వరకు స్టేషన్ పరిధిలో 159 మంది బెల్టు షాపుల నిర్వాహకులపై కేసులు నమోదు చేశాం. మొత్తం 285.58 లీటర్ల మద్యం, 6.5 లీటర్ల బీరు స్వాధీనం చేసుకున్నాం. బెల్టు షాపులు నిర్వహించినా లేదా గ్రామాలలో అనధికార వేలంపాటలు చేసినా కఠిన చర్యలు తప్పవు" అని హెచ్చరించారు.అలాగే, మద్యం దుకాణాలపై ఎప్పటికప్పుడు తనిఖీలు కొనసాగుతున్నాయని, నిబంధనలకు విరుద్ధంగా అమ్మకాలపై ఎటువంటి రాయితీ ఉండదని స్పష్టం చేశారు.ఎం.ఆర్.పీ.కు మించి మద్యం విక్రయించినా, గ్రామాలలో నాటుసారాయి ఆనవాళ్లు ఉన్నా వెంటనే 9440902367కు ఫిర్యాదు చేయాలని, ఫిర్యాదు చేసిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.అక్రమ మద్యం నిర్మూలన కోసం ఎక్సైజ్ శాఖ చర్యలు మరింత వేగవంతం కానున్నాయని అధికారులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ పి. శాంతిలక్ష్మి, హెడ్ కానిస్టేబుళ్లు యం.డి. జే. బాషా, పి.బి.యస్.వి.ఆర్ రాజు, కానిస్టేబుల్ ఏ. అప్పారావు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవగాహనా సదస్సు నిర్వహించిన సీఐ

విశాలాంధ్ర-రాజాం:రాజాం పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.అశోక్ కుమార్ గురువారం రాజాం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు నేడు నిషేధిత మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, రోడ్డు ప్రమాదాల నివారణ, మహిళా భద్రతపై అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు.విద్యార్థులు మాదకద్రవ్యాల వలలో పడకుండా జాగ్రత్తగా ఉండాలని, మత్తు పదార్థాలు వ్యక్తి జీవితం, కుటుంబం, భవిష్యత్తును నాశనం చేస్తాయని ఆయన స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా నిర్లక్ష్యంతోనే జరుగుతాయని, ట్రాఫిక్ నియమాలు పాటించడం ప్రతి పౌరుడి బాధ్యత అని విద్యార్థులకు సూచించారు.అదే విధంగా మహిళల భద్రత, స్వీయరక్షణ, ప్రమాద సమయంలో ఎలాంటి చర్యలు తీసుకోవాలో విద్యార్థులకు వివరించారు. సమాజంలో మహిళలపై జరిగే నేరాలను అరికట్టడంలో యువత ముందుండాలని ఆయన అన్నారు.కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాల్లో 3-6 ఏళ్ల పిల్లలకు ఫ్రీ స్కూల్ వెంటనే జీవో ఇవ్వలి

విశాలాంధ్ర-రాజాం: రాజాంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నిర్వహించిన సమావేశంలో యూనియన్ గౌరవాధ్యక్షులు సిహెచ్ రామ్మూర్తి నాయుడు మాట్లాడారు. అంగన్వాడీ కేంద్రాల్లో మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలకు ఫ్రీ స్కూల్ విధానాన్ని అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జీవో జారీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నా ప్రభుత్వం స్పందన నెమ్మదిగా ఉందని ఆయన విమర్శించారు. తమ న్యాయమైన సమస్యల పరిష్కారానికి అవసరమైతే సమరశీల పోరాటాలకు సిద్ధంగా ఉండాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.సంఘబలం ఉంటేనే అంగన్వాడీ వ్యవస్థ బలోపేతం అవుతుందని రామ్మూర్తి నాయుడు సమావేశంలో పేర్కొన్నారు.

సింగరాయిలో ఆధార్ కేంద్రం తనిఖీ..

పెండింగ్ విద్యార్థుల బయోమెట్రిక్ అప్డేషన్ చేయాలని సూచన

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని సింగరాయిలో ఏర్పాటు చేసిన ఆధార్ నమోదు కేంద్రాన్ని మండల విద్యాశాఖాధికారి పి.బాల భాస్కర్‌రావు గురువారం సందర్శించారు. కేంద్రం కార్యకలాపాలను పరిశీలించిన ఆయన, ఎంబీయూ పెండింగ్‌లో ఉన్న విద్యార్థులందరికీ నిర్బంధంగా బయోమెట్రిక్ అప్డేషన్ తక్షణమే పూర్తి చేయాలని సిబ్బందికి ఆదేశించారు. విద్యార్థుల వివరాల అప్‌డేషన్ ఆలస్యమైతే వివిధ విద్యా పథకాల లబ్ధులు పొందడంలో ఇబ్బందులు తలెత్తుతాయని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సీఆర్ఎంఎట్ కె. రాంప్రసాద్ పాల్గొన్నారు.

జమ్ము సచివాలయం ను తనిఖీ చేసిన కమిషనర్

విశాలాంధ్ర-విజయనగరం :నగరంలోని జమ్ము ప్రాంతంలో ఉన్న 7వ నెంబరు సచివాలయాన్ని గురువారం విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. హాజరు పట్టి తదితర రికార్డులను గమనించారు. సకాలంలో కార్యదర్శులు విధులకు హాజరవుతున్నారా లేదా అన్నది అడిగి తెలుసుకున్నారు. విధులు పట్ల ఉదాసీనంగా ఉన్న వారిని మందలించారు. ఇటువంటివి పునరావృతం కాకుండా చూసుకోవాలని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు సచివాలయాల పరిధిలో క్షేత్రస్థాయి పర్యటనలు చేసి ప్రజా సమస్యలను గుర్తించాలన్నారు. వాటి పరిష్కారానికి తగు చొరవ చూపాలని అన్నారు. అలాగే ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులు తక్షణమే పరిష్కారమయ్యే దిశగా కృషి చేయాలన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతాంశాలు శతశాతం అమలయ్యే విధంగా చూడాలన్నారు.

58వ.జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు

విశాలాంధ్ర-గుర్ల: 58వ.జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గురువారంతో ముగింపు అయ్యాయి కార్యక్రమానికి రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి, విజయనగరం రాజాం నియోజకవర్గ పరిశీలకులు కే.వి సూర్యనారాయణ రాజు మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయాలును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.వివిధ పోటీల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు సంపాదించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తోట తిరుపతి రావు, లైబ్రరీ మాస్టర్ రామారావు,గ్రామ సర్పంచ్ ప్రసాద్ , ఎంపీటీసీ సీతారాం,ఎస్.ఐ నారాయణరావు ,ఎం.ఈ.ఓ భాను ప్రకాష్ , గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఆదిత్య డిగ్రీ ,పీజీ కళాశాలలో ముగిసిన 58వ గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: పట్టణంలో ఉన్న ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలలో ఈనెల 14 నుండి ప్రారంభమైన 58వ గ్రంథాలయ వారోత్సవాలు గురువారంతో ముగిసాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ కె శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయ ఆవశ్యకతను నేటి తరానికి కావలసిన డిజిటల్ లైబ్రరీ యొక్క వివరాలను వివరించారు. ప్రతిరోజు ఒక పుస్తక పఠనం చేయాలని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ బి దామోదర్ రావు మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థులు అందరూ కళాశాలలో ఉన్న గ్రంథాలయాన్ని వినియోగించుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయాల సమన్వయ కర్త ,సామాజిక కర్త అబ్దుల్ ర ఫూఫ్, వైస్ ప్రిన్సిపాల్ ఆర్ నవీన్ కుమార్, ఎన్ ఎస్ ఎస్ పిఓలు, లైబ్రేరియన్ ఆర్ వేణుగోపాలరావు తదితరులు పాల్గొన్నారు

22న అన్ని గ్రామ పంచాయితీల్లో పత్యేక గ్రామ సభలు

విశాలాంధ్ర-విజయనగరం: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 22వ తేదీన విజయనగరం జిల్లాలోని అన్ని గ్రామ పంచాయితీల్లో పత్యేక గ్రామ సభలు నిర్వహించనున్నట్లు జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు యస్. శారదా దేవి తెలిపారు. ఉపాధి హామీ పథకం అమలు మరింత పారదర్శకంగా, ప్రజలకు చేరువగా ఉండే విధంగా ఈ గ్రామ సభలను నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు గ్రామాల్లో సభా ఏర్పాట్లను పూర్తిచేసి, ప్రజలకు అందించే సేవలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయితీల ఉపాధి శ్రామికులు, గ్రామస్తులు, గ్రామ ప్రజా ప్రతినిధులు ఈ గ్రామ సభలకు హాజరై తమ సమస్యలను నేరుగా అధికారులకు తెలియజేసి పరిష్కారం పొందాలని ఆమె సూచించారు. ఉపాధి హామీ పథకం అమలులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవడానికి ఈ ప్రత్యేక గ్రామ సభలు వేదికగా ఉపయోగపడతాయని తెలిపారు. కొత్తగా దరఖాస్తులు స్వీకరణ, పరిశీలన చేసి అర్హులైన వారికి జాబ్ కార్డుల జారీ. ఉపాధి శ్రామికుల నుండి పని కోసం దరఖాస్తుల స్వీకరణ. ఇటీవల ఈ%-%కెవైసీ లోపాల కారణంగా రద్దు/తొలగింపు అయిన జాబ్ కార్డులను మళ్లీ పరిశీలించి, అర్హులను వెంటనే పునరుద్ధరించే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా ఉపాధి శ్రామికులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని, 22వ తేదీన తమ గ్రామ పంచాయితీల్లో జరిగే ప్రత్యేక గ్రామ సభలకు తప్పనిసరిగా హాజరు కావాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

నేరాలు జరగకుండా జ్యావెలరీ దుకాణాల యజమానులు అప్రమత్తంగా ఉండాలి

సిఐ కె.అశోక్ కుమార్

విశాలాంధ్ర-రాజాం: జ్యూవెలరీ దుకాణాల వద్ద నేరాలు సంభవించకుండా వ్యాపారులు అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకోవాలని రాజాం సిఐ కె. అశోక్ కుమార్ సూచించారు. రాజాం పోలీస్ స్టేషన్‌లో బంగారు వ్యాపారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పండగ సీజన్ సమీపిస్తున్న నేపథ్యంలో దొంగతనాలు, చోరీలు జరగకుండా ప్రతి వ్యాపారి ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన హెచ్చరించారు. ప్రతి దుకాణంలో సీసీ కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి, అలాగే దుకాణాల ముందు%-%వెనుక భాగాల్లో పూర్తి భద్రతా ఏర్పాట్లు ఉండాలని సూచించారు. వీలైతే సెక్యూరిటీ గార్డులను కూడా నియమించుకోవడం మంచిదని సిఐ సలహా ఇచ్చారు. వ్యాపారులు అప్రమత్తంగా ఉండి, భద్రతా చర్యలను పాటిస్తే నేరాలు జరగకుండా అరికట్టవచ్చని ఆయన పేర్కొన్నారు.

ఈగల్ టీం ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రగ్స్ అనర్థాలపై అవగాహన

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఈగల్ టీం ఆధ్వర్యంలో గురువారం స్థానిక బిపిఎం జిల్లా పరిషత్ హై స్కూల్ లో విద్యార్థులకు డ్రగ్స్ యొక్క అనర్థాలపై అవగాహన కార్యక్రమాన్ని హెచ్ సి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పెరుగుతున్న గంజాయి వినియోగం , రవాణాను దృష్టిలో ఉంచుకొని ప్రజలందరూ ముఖ్యంగా విద్యార్థులు డ్రగ్స్ యొక్క అనర్థాలను ఎన్ డి పి ఎస్ చట్టం గురించి తెలుసుకోవాలని ఉద్దేశంతో ఈగల్ ఐజి ఆకే రవి కృష్ణ ఆదేశాల మేరకు జిల్లా ఈగల్ "డ్రగ్స్ వద్దు బ్రో" అనే కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులకు డ్రగ్స్ వలన ఆరోగ్యానికి కలిగే హానికర ప్రభావాలు, ఎన్ డి పి ఎస్ చట్టం కింద వచ్చే శిక్షలు, డ్రగ్స్ నుండిదూరంగా ఉండాలని కోరారు.డ్రగ్స్ సంబంధిత సమాచారం లేదా ఫిర్యాదుల కోసం విద్యార్థులు, తల్లిదండ్రులు ఈగల్ విభాగం టోల్-ఫ్రీ నంబర్ 1972 కు సమాచారాన్ని తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో పి సి లువెంకటేష్ ,కోటేశ్వరరావు, లక్ష్మణరావు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

గండికోట కోటను సందర్శించిన ఏపీ పియుసి కమిటీ సభ్యులు

.పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు గల అవకాశాలను పరిశీలించిన కమిటీ

విశాలాంధ్ర-బొబ్బిలి : వైఎస్ఆర్ జిల్లా, జమ్మలమడుగు మండలంలో ఉన్న పురాతన గండికోట కోటను గురువారం సాయంత్రం పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ ఆధ్వర్యంలో సభ్యులంతా కలిసి సందర్శించారు. విజయనగర కాలంలో గండికోటను 300 సంవత్సరాలు పెమ్మసాని రాజులు పరిపాలించిన ఎంతో చారిత్రకత కలిగిన లిగండికోట కోటను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకులి గల అవకాశాలను పరిశీలించి, ప్రభుత్వానికి నివేదిక సమర్పించనున్నట్లు తెలిపారు.. పియుసి కమిటీ సభ్యులైన ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కె.కె.రంగారావు (బేబీ నాయన) ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 - అర్హులైన పేదలు దరఖాస్తు చేసుకోవాలి

విశాలాంధ్ర-రాజాం: భారతీయ జనతా పార్టీ విజయనగరం పార్లమెంటరీ జిల్లా సీనియర్ నాయకుడు మిత్తిరెడ్డి మధుసూదనరావు రాజాం లో పత్రిక ప్రకటన విడుదల చేశారు. పేద కుటుంబాలకు ఇళ్లు నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వం "ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0" అమలు చేస్తున్నది. అర్హులైన ఇల్లు లేని కుటుంబాలు అవసరమైన పత్రాలు ు ఆధార్, రేషన్ కార్డు, బ్యాంక్ పాస్‌బుక్, ల్యాండ్ డాక్యుమెంట్, కుల-ఆదాయ ధ్రువీకరణ పత్రాలు ు తీసుకొని దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంత ప్రజలు గ్రామ సచివాలయంలో, అర్బన్ ప్రాంత ప్రజలు వార్డు సచివాలయం లేదా మండల హౌసింగ్ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించుకోవచ్చని తెలిపారు.

డ్రంకన్ డ్రైవ్ కేసులో నిందితుడికి మూడు రోజుల జైలు

ఎస్పీ ఎ.ఆర్.దామోదర్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : విజయనగరం జిల్లా రాజాం పోలీసు స్టేషను పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడిపిన నిందితుడికి మూడు రోజులు జైలుశిక్ష విధిస్తూ రాజాం జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కె.నైమిష తీర్పు వెల్లడించారని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు. వివరాల్లోకి వెళ్తే... రాజాం సిఐ కే.అశోక్ కుమార్ ఆధ్వర్యంలో రాజాం పోలీసులు పట్టణంలో డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు చేపట్టి, మద్యం సేవించి, వాహనాలు నడిపిన తమిరి దుర్గా ప్రసాద్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని, రాజాం పోలీసులు డ్రంకన్ డ్రైవ్ కేసులు నమోదు చేసి, నవంబరు 20న రాజాం జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కే.నైమిష వద్ద హాజరుపర్చగా, సాక్ష్యాలను పరిశీలించి, నిందితుడు డ్రంకన్ డ్రైవ్ చేసినట్లుగా నిర్ధారించి, మూడు రోజుల జైలుశిక్ష విధిస్తూ తీర్పును వెల్లడించారని తెలిపారు. మెజిస్ట్రేట్ వారు ఇచ్చిన ఉత్తర్వులు మేరకు నిందితుడిని రాజాం సబ్ జైలుకు తరలించామన్నారు.ాామద్యం సేవించి వాహనాలను నడిపి ప్రమాదాలకు కారణమవుతున్నందున ఈ తరహా నేరాన్ని తీవ్రంగా పరిగణించి, నిందితులకు జైలుశిక్ష విధించే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు.

జీడి మామిడి రైతులకు ఆధునిక సాగు పద్ధతులపై శిక్షణ

విశాలాంధ్ర-గరివిడి : గరివిడి మండలం దుగ్గువలసలో జీడి,మామిడి రైతుల కోసం ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణా కార్యక్రమం గురువారం నిర్వహించారు. చీపురుపల్లి ఉద్యాన శాఖ అధికారి అనూష, గ్రామ సర్పంచులు, ఉపసర్పంచుల సమన్వయంతో జరిగిన ఈ కార్యక్రమానికి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త కుటబాయి శ్రీనివాసరావు హాజరయ్యారు.జీడి మామిడి సాగులో ఆధునిక పద్ధతులు, చీడపీడల నివారణ, నాణ్యమైన దిగుబడి సాధనపై రైతులకు వివరణ ఇచ్చారు. ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, పరికరాలు, పంట బీమా పథకాల వివరాలు కూడా తెలియజేశారు. శిక్షణలో పాల్గొన్న 50 మంది రైతులు సందేహాలు నివృత్తి చేసుకొని ఇలాంటి కార్యక్రమాలు తరచూ నిర్వహించాలని కోరారు.

ఎస్సీ కమిషన్ చైర్మన్ ను కలిసిన ఔట్సోర్సింగ్ జేఏసీ జిల్లా నేతలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: విజయనగరం జిల్లా పర్యటనలో ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కమిషన్ చైర్మన్ కే ఏస్ జవహర్ ని విజయనగరం ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ - జేఏసీ జిల్లా శాఖ నేతలు జిల్లా పరిషత్ గెస్ట్ హౌస్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా అధ్యక్షులు గండిపిల్లి మహేంద్ర బాబు ఆధ్వర్యంలో, ప్రధాన కార్యదర్శి పల్లికల శ్రీనుతో పాటు ఇతర జేఏసీ నేతలు జిల్లా పరిషత్ గెస్ట్ హౌస్ లో ఆయనకు పుష్పగుచ్ఛం దుస్సాలువతో శుభాకాంక్షలు తెలియజేశారు రాష్ట్రంలో ఉన్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం హెచ్ ఆర్ పాలసీ అమలు చేయాల్సిందిగా మా డిమాండ్ ను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లాల్సిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ నాయకులు, జాయింట్ సెక్రెటరీ బి కిషోర్ జిల్లా కమిటీ సభ్యులు ఎం రమణ కమిటీ సభ్యులు, మొదలగువారు పాల్గొన్నారు.

పలువార్డుల్లో మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి పర్యటన

విశాలాంధ్ర-బొబ్బిలి : పట్టణం లో మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి పలు వార్డుల్లో పర్యటించారు. ఎల్. రామలక్ష్మి క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా మునిసిపల్ అసిస్టెంట్ ఇంజనీర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్, పర్యావరణ ఇంజనీర్ సోమేశ్వరరావు, పబ్లిక్ హెల్త్ మేస్త్రీలు మరియు వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీలతో రాణి మల్లమ్మ దేవి పార్కు, రాతి పని వారి వీధి, కోరాడ వీధి మరియు స్వామి వారి వీధి ఏరియాలలో పర్యటించారు. రాణి మల్లమ్మ దేవి పార్క్ చెరువు గట్టు పరిశీలించి అక్కడ చెత్తలను ఏరి వేయించాలని, రాతి పని వారి వీధి వెనుక ఉన్న ఇళ్ళు వారు వారి ఇంటి యొక్క చెత్తలను మరియు వ్యర్థాలను మల్లమ్మ దేవి చెరువు గర్భంలో వేస్తున్నట్లుగా గుర్తించి వాటిని తొలగించాలని మరల ఎవరూ కూడా చెత్తలను చెరువు గర్భంలో వేయకుండా చూడాలని శానిటరీ ఇన్స్పెక్టర్ మురళి కి ఆదేశించారు. చెరువు గట్టు చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ గారికి ఆదేశించారు. తదుపరి అన్న క్యాంటీన్ ఎదురుగా రోడ్డుపైన లీక్ అవుతున్న పైపులైన్లు పరిశీలించి వాటికి వెంటనే మరమ్మతులు చేయించాలని మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ ఈశ్వర గుప్తా కి ఆదేశించారు.

వసతిగృహాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కే ఏ జవహర్

విశాలాంధ్ర-రామభద్రపురం : సాంఘిక సంక్షేమ వసతి హాస్టల్స్ ను వార్డెన్లు శుభ్రంగా ఉంచుకోవాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ కమిషన్ చైర్మన్ కేఏ జవహర్ అన్నారు. గురువారము సాయంకాలం మండల కేంద్రంలో సాంఘిక సంక్షేమ వసతి హాస్టలను ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన హాస్టల్ మొత్తం పరిశీలించారు. ముఖ్యంగా వసతి గృహంలో విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు పాటించాలని వార్డెన్ వెంకటరమణకు సూచించారు. పరిసరాలంతా పరిశుభ్రంగా ఉంటే విద్యార్థుల ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ముఖ్యంగా మెనూ విషయంలో వేడివేడి పదార్థాలు వండి పెట్టాలని అన్నారు. విద్యార్థులకు ఎటువంటి అనారోగ్య సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు. అలాగే విద్యార్థుల చదువు పై వార్డెన్ సారించాలని తెలిపారు. ప్రభుత్వము విద్యార్థుల విద్యాభ్యాసము కొరకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు. ఈయన వెంట రాష్ట్ర సాంఘిక సంక్షేమ కార్యదర్శి చిన్న రాముడు సంక్షేమ శాఖ డిడి, అన్న పూర్ణ వున్నారు.

ఫైర్ సెక్యూరిటీ సర్వీస్ సేవలను విస్తృతం చేస్తాం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఐఎఫ్ ఎస్ సి సంస్థ ఆధ్వర్యంలో ఫైర్ సెక్యూరిటీ సర్వీసులను మరింత విస్తృతం చేస్తామని ఫౌండర్ శ్రీను మహంతి అన్నారు. గురువారం నగరంలో ఐ ఎఫ్ ఎస్ సి కార్యాలయంలో ఫైర్ సెక్యూరిటీ సర్వీసును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో పరిశ్రమలలో పెద్దపెద్ద వాణిజ్య సముదాయాల్లో ,అపార్ట్మెంట్లలో జరిగే ప్రమాదాలు, సెక్యూరిటీ లోపాలను సరి చేసేందుకు, ప్రమాదాల బారి నుండి ప్రాణ, ఆస్తులను కాపాడేందుకు ఫైర్ సేఫ్టీ సెక్యూరిటీ సర్వీసును తమ సంస్థ ద్వారా సేవలు అందిస్తున్నామన్నారు. ఇంటర్నేషనల్ స్టాండర్డ్ కు తగ్గట్టుగా తమ సర్వీసులు ఉంటాయన్నారు. సుమారు 15న సంవత్సరాల అనుభవంతో తమ సంస్థ అధునాతన విధానాలతో సెక్యూరిటీ సర్వీసులోఅడుగుపెట్టడం జరిగిందన్నారు.

మహారాజా స్వయంప్రతిపత్తి కళాశాల లో 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర విజయనగరం టౌన్ : మహారాజా స్వయంప్రతిపత్తి కళాశాల లో 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఈనెల 14 నుండి గురువారం వరకు నిర్వహించారు దీనిలో భాగంగా విద్యార్థుల కు అనేక వ్యాసరచన, వ్యక్తృత్వం , క్విజ్ మొదలగు పోటీలను లైబ్రరీ కమిటీ మెంబర్లు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ముగింపు సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎం సాంబశివరావు చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఉన్న అత్యున్నతమైనటువంటి కళాశాలలో మహారాజ కళాశాల ఒకటని, ఈ మహారాజ కళాశాలలో 30 వేలు వరకు పుస్తకాలు విద్యార్థులు చదువుకోడానికి అందుబాటులో ఉన్నాయని, ఇవి కాకుండా ఆన్లైన్లో కూడా చాలావరకు సదుపాయాలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో లైబ్రరీ ఇంచార్జి ఉదయకుమారి , విద్యార్థి విభాగం కన్వీనర్ వి బాబ్జి, అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు